# ప్రజా ఆశీర్వాద సభకు ఏర్పాట్లు పూర్తి



దేవరకద్రలో ముస్తాబవుతున్న వేదిక

- భారీ ఎత్తున్న జనసమీకరణకు కసరత్తు

దేవరకద్ర, నవంబర్ 5 : దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో సోమవారం జరిగే ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరుకానున్నారు. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో సీఎం కేసీఆర్ వస్తున్న సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల సమీపంలో 11 ఎకరాల 8 గుంటల స్థలంలో సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మూడు రోజులుగా సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. 70వేల మంది ప్రజలు కూర్చునేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. అదేవిధంగా సభ వద జర్నలిస్టులు, మహిళలు, పురుషులు వేర్వేరుగా కూర్చునేలా బారికేడ్లను ఏర్పాట్లు చేశారు. సభకు వచ్చే ప్రజల వాహనాల రాకపోకలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా మూడు ప్రాంతాల్లో వాహనాలు అపేందుకు పార్కింగ్ స్థలాలు ఏర్పా టు చేశారు. సీఎం కేసీఆర్ సభకు నియోజకవర్గంలోని 8 మం డలాల నుంచి పెద్ద ఎత్తున్న ప్రజలు తరలిరానున్నారు. మూ డోసారి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గెలిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలు భావిస్తున్నారు.

**500 మందితో పోలీసు బందోబస్తు**

ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరుకానుండడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే సభకు సీఎం కేసీఆర్ హెలికాప్టర్‌లో రానున్నారు. ఈ క్రమంలో సభతోపాటు హెలీప్యాడ్, కాన్వాయ్, పార్కింగ్, సభాప్రాంగణం, ప్రధాన రహదారులు తదితర ప్రాంతాల్లో దాదాపు 500 మందికిపైగా పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఎస్పీ హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గురు ఏఎస్పీలు, ఐదుగురు డీఎస్పీలు, 40 మంది ఎస్సైలతోపాటు పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా అగ్నిమాపక శాఖ ఫైర్ ఇంజిన్‌తో పాటు సిబ్బందిని ఏర్పాటు చేశారు.

**వాహనాలకు పార్కింగ్ ప్రదేశాలు**

భూత్పూర్, దేవరకద్ర మండలాల్లోని వివిధ గ్రామాల నుంచి వచ్చే వాహనాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పార్కింగ్ చేయాలి. చిన్నచింతకుంట, దేవరకద్రలోని గ్రామాల నుంచి వచ్చే వాహనాలను రైయిచూర్ రోడ్డు పెట్రోల్ బంక్ ఎదుట పార్కింగ్ చేయాలి. కొత్తకోట, మదనాపూర్, అడ్డాకుల, చిన్నచింతకుంట, దేవరకద్ర వైపు నుంచి వచ్చే వాహనాలను అమ్మాపూర్ రోడ్డు హెచ్‌పీ గ్యాస్ సిలిండర్ గోదాం వద్ద పార్కిగ్ చేయాలి.

# బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై ప్రచారం



దేవరకద్రలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



దేవరకద్ర రూరల్ : చింతకుంటలో ప్రచారం చేస్తున్న నాయకులు

దేవరకద్ర, నవంబర్ 5 : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమపథకాలు, బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కేంద్రంతోపాటు మండలంలోని ప్రతి గ్రామంలో గడపగడపకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో ఎంపీపీ రమాదేవి, మండలాధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి పట్టణంలో ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. తెలంగాణలో అందుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతిగడపకు వివరించారు. ఈసారి అత్యధిక మెజార్టీతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ, పట్టణాధ్యక్షుడు బాలరాజు, మాజీ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్, సత్యంసాగర్, శివనంద్, కుర్వరాము, రాధాకృష్ణ, యుగేందర్‌రెడ్డి, చాల్మారెడ్డి, సయ్యద్ జక్కి, బైండ్ల రాములు,బాలరాజు, ఆంజనేయులు ఉన్నారు.

**చింతకుంటలో..**

దేవరకద్రరూరల్(చిన్నచింతకుంట), నవంబర్ 5 : చిన్నచింతకుంట, కౌకుంట్ల మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ రూపొందించిన అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేసి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మదనాపురంలో..**

మదనాపురం, నవంబర్ 5 : రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కావాలంటే బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని సర్పంచ్ శ్రీనివాసులు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని గోవిందహళ్లిలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలతోపాటు ఎన్నికల మెనిఫెస్టోలో చెప్పిన పథకాలు రాష్ట్రంలో మళ్లీ అమలు కావాలంటే కారుగుర్తుకే ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సోమవారం దేవరకద్ర మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలిరావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ద్వారకానగరంలో బీఆర్ఎస్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతి, ఎంపీపీ పద్మావతి, మహిళా మండలాధ్యక్షురాలు అనురాధ, మహిళా సమాఖ్య మాజీ అధ్యక్షురాలు అర్చన, సర్పంచులు శ్రావణి, శారధ, విష్ణు, రమేశ్, కృష్ణ ఎన్నికల ప్రచారం చేశారు.

**భూత్పూర్‌లో..**

భూత్పూర్, నవంబర్ 5 : బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో నాయకులు ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి మండలంలోని వెల్కిచర్లలో ప్రచారం చేస్తూ ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే గ్రామాలకు మహర్దశ వస్తుందన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారని, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని పనులను చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును మండలంలోని కరివెనకు తీసుకురావడంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కృషి ఎంతో ఉందని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీలోని వార్డుల్లో, మండలంలోని గ్రామాల్లో నాయకులు విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహాగౌడ్, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, బాలకోటీ, రామకృష్ణ, మూడా డైరెక్టర్లు చంద్రశేఖర్‌గౌడ్, సాయిలు, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, సత్యనారాయణ, బాలస్వామి, అజీజ్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.



భూత్పూర్ : రాందాస్‌తండాలో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్

## స్వచ్ఛందంగా తరలిరావాలి

మూసాపేట, నవంబర్ 5 : బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధినేత, సీఎం కేసీఆర్ సోమవారం దేవరకద్రలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గం నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని దేవరదక్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. ఆయన ఆదివారం నమస్తే తెలంగాణతో మాట్లాడుతూ దేవరకద్రలోనే తొలి సభ ఉంటుంది. ఉదయం సమయానుకూలంగా సీఎం కేసీఆర్ వస్తారని, కావున ప్రజలు త్వరగా సభ ప్రాంతానికి చేరుకోవాలని కోరారు. దేవరకద్ర నియోజకవర్గానికి అడిగి వెంటనే నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌ను, ఎమ్మెల్యేగా తనన్ను ఆశీర్వదించేందుకు అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని ఎమ్మెల్యే ఆల కోరారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జెడ్పీటీసీ

మూసాపేట, నవంబర్ 5 : అపర భగీరథుడు సీఎం కేసీఆర్ దేవరకద్ర వస్తున్న సందర్భంగా నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని మూసాపేట జెడ్పీటీసీ ఇంద్రయ్యాసాగర్ కోరారు. ఆదివారం నిజాలాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు దిలీప్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి సీఎం కేసీఆర్ సభకు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా నిజాలాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## ప్రతిఇంటికీ ప్రభుత్వ పథకాలు



బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 5 : పేదల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు తెలంగాణలోని ప్రతి గడపకూ చేరాయని అడ్డాకుల జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 30 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి జెడ్పీటీసీ గులాబీ కుండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమం లో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, సర్పంచ్ శ్రీకాంత్, కోఆప్షన్ సభ్యుడు ఖాజాగోరి, యూత్ మండలాధ్యక్షుడు బాలరాజు, టౌన్ అధ్యక్షుడు మహేశ్‌యాదవ్, దేవేందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ఖర్చును పక్కాగా పర్యవేక్షించాలి



సీఎం కేసీఆర్ సభా ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

దేవరకద్ర, నవంబర్ 5 : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల వ్యయాన్ని పక్కాగా పర్యవేక్షించాలని దేవరకద్ర నియోజకవర్గ ఎన్నిక ఖర్చుల పరిశీలకుడు జీవీ తేజస్వి సూచించారు. ఆదివారం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల పోటీల్లో నిలబడే వ్యక్తి ఖుర్చుల వివరాలు పక్కాగా నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం సీఎం కేసీఆర్ సభ ప్రాంతాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి దేవరకద్ర తాసీల్దార్ బ్రహ్మంగౌడ్, అధికారులు జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.